క్లుప్తంగా

కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం

● మాజీ ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై, ఎమ్మెల్యే కడియంపై మండిపడ్డారు. మాదిగ సోదరుల వల్లే జెడ్పీటీసీగా, ఎంపీగా, సీఎంగా అయ్యానని చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రస్తుతం దళితులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గ్రామసభల్లో జరగాల్సిన ఇందిరమ్మ ఎంపిక కడియం శ్రీహరి, అతడి అనుచరుల ఇళ్లలో జరుగుతుందని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి నియోజకవర్గంలో 35 శాతం ఉన్న మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లలో తగిన ప్రాధాన్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

‘అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు’



మాట్లాడుతున్న శిరీష్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువస్తూ పనులు చేపడుతుండగా ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు చీటికి మాటికి ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మరోసారి విమర్శలు పునరావృతమైతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూలుకుంట్ల రాజశేఖర్‌రెడ్డి, మంద రాజు, నెలమంచ అజయ్‌రెడ్డి, కొలిపాక సతీష్, అంబటి కిషన్‌రాజ్ పాల్గొన్నారు.

‘తిరంగా యాత్ర విజయవంతం’

జనగామ రూరల్: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైనికులకు మద్దతుగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన తిరంగాయాత్ర విజయవంతమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైనికులకు మద్దతుగా నిర్వహించిన ఈకార్యక్రమంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా పాల్గొన్న ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు.

మహానాడు ‘వలంటీర్’గా రామిని హరీశ్



జనగామ: ఏపీ టీడీపీ ఆధ్వర్యంలో జరుపతల పెట్టిన మహానాడు వలంటీర్ల నిర్వహణ కమిటీ సభ్యుడిగా జనగామ నియోజకవర్గ పార్టీ మాజీ ఇన్‌చార్జ్ రామిని హరీశ్‌ను నియమించారు. ఈ మేరకు అధిష్టానం నుంచి అధికార లెటర్‌ను పంపించారు. తన సేవలను గుర్తించి పార్టీ మహానాడులో సేవ చేసే అవకాశం కల్పించిందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

పాము కాటుతో వ్యక్తి మృతి


చిల్పూరు: పాముకాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు.. సోడాషపల్లి గ్రామానికి చెందిన చెందిన కాలియ రవి (43) వెంకటాద్రిపేట గ్రామంలో మామిడి తోటను లీజుకు తీసుకున్నాడు. రోజు మాదిరిగా సోమవారం రాత్రి మామిడి చెట్టు కింద నిద్రించాడు. అర్ధరాత్రి పాముకుట్టినట్లు అనిపించడంతో కుటుంబ సభ్యులకు చెప్పి కిందపడిపోయాడు. వెంటనే 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య పెంటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

దేవరుప్పుల: ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడి తీవ్రగాయాలపాలైన వ్యక్తి దుర్మరణం పొందిన ఘటన మంగళవారం పెద్దతండాలో చోటుచేసుకుంది. ఎస్సై ఊర సృజన్‌కుమార్ కథనం మేరకు.. పడమటితండా(పెద్దతండా)కు చెందిన బోడ సుందర్ (55) మంగళవారం ఉదయం తండాకు చెందిన ఓ వ్యక్తి బిల్డింగ్ ఆనుకొని ఉన్న కొబ్బరి చెట్టు కొడుతున్న క్రమంలో సహకరించే క్రమంలో బిల్డింగ్‌పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జనగామలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పెరిగిన ధరలు.. తగ్గిన సబ్సిడీ

- చుక్కలు చూపిస్తున్న పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు
- ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చినా కొనలేని దుస్థితి
- ఇలాగైతే రసాయన ఎరువుల వాడకం తగ్గేదెలా..?



జీలుగ విత్తనాలు

లింగాలఘణపురం: రసాయన ఎరువులు లేకుండా భూసారాన్ని పెంచేందుకు రైతులు పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ, పిల్లిపెసర, జనుము వంటి వాటిని వేసి దుక్కిలో దున్ని పంటలను సాగు చేస్తారు. దీంతో రసాయన ఎరువుల వాడకం తగ్గి భూసారం పెరుగుతుంది. అందుకు ప్రభుత్వం కూడా ప్రోత్సాహకంగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులను ప్రతి ఏడాది వానా కాలంలో అందజేస్తోంది. రైతులు కూడా ముందుకు వచ్చి పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలను వేస్తుంటారు. ఈ ఏడాది ఏకంగా అమాంతం ధరలు రెండితలై చుక్కలు చూపిస్తుండగా ప్రభుత్వం కూడా సబ్సిడీ తగ్గించింది. గతంలో 63 శాతం సబ్సిడీతో అందించగా నేడు 50 శాతం ప్రభుత్వం అందించే సబ్సిడీతో కూడా విత్తనాలు కొనేందుకు రైతులు ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.

పెరిగిన ధరలతో పాటు తగ్గిన సబ్సిడీ

పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, పిల్లిపెసర, జనుము ధరలు గత ఏడాదితో పోల్చితే రెండితలు కాగా ప్రభుత్వం అందించే సబ్సిడీ కూడా తగ్గించింది. గత ఏడాది 63 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలు ఇచ్చిన ప్రభుత్వం నేడు 50 శాతం సబ్సిడీనే ఇస్తుంది. ఉదాహరణకు గత ఏడాది జీలుగ విత్తనాలు 30 కిలలో బ్యాగుకు రూ.2,790లు కాగా ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రూ.1,674లు పోను రైతు రూ.1,116లు చెల్లించి 30 కిలలో బ్యాగును తీసుకున్నాడు. నేడు ఇదే 30 కిలలో బ్యాగు ధర ఏకంగా రూ.4275 కాగా ప్రభుత్వ 50 శాతం సబ్సిడీ రూ.2,137.50 కాగా రైతు రూ.2,137.50 చెల్లించాల్సి వస్తుంది. అంటే గత ఏడాది రూ.1,116కు వచ్చిన 30 కిలోల జీలుగ నేడు రూ.2,137.50 అంటే రూ.1,021.50 పైసలు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ఏడాదిలోనే రెండితలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

ఇలాగైతే రసాయన ఎరువులు తగ్గేదెలా..?

పచ్చిరొట్ట విత్తనాల ధరలు పెంచి ప్రభుత్వం అందించే సబ్సిడీ తగ్గించడంతో రైతులు ఏ విధంగా పచ్చిరొట్టె ఎరువులను వినియోగించి రసాయన ఎరువులు ఎలా తగ్గిస్తారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక డీఏపీ ధర రూ.1,300 ఉంటే 30 కిలలో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు ప్రభుత్వం అందించిన సబ్సిడీ పోను రూ.2,137.50లు చెల్లించాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతు రసాయన ఎరువుల వైపు మొగ్గ చూపే ప్రమాదం ఉంది.

గిట్లయితే జీలుగలను ఎట్లా కొంటారు.



పచ్చి ఎరువులైన జీలుగ ధరలను గిట్ల పెంచితే ఎట్లా కొంటాం. పోయిన సారి 30 కిలోలకు రూ.1,116లు ఇచ్చినం ..రెండు బ్యాగులు తీసుకున్నా.. నాలుగు ఎకరాల పొలంలో సల్లిన. డీఏపీ తక్కువ వేసిన. గిప్పుడు 30 కిలోలకు రూ.2,137 అంటున్నరు.. ఎట్లా కొంటాం.. ఏం సాగు చేస్తాం.. డీఏపీ సంచే మంచిగున్నట్టుంది.

\- పెండ్లి అశోక్, రైతు, పటేల్‌గూడెం

ధరలు పెరిగాయంటున్నారు..

పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల ధరలు పెరిగాయని అంటున్నారు. దీంతో ప్రభుత్వం అందించే సబ్సిడీ పోను రైతు రూ.2,137.50లు చెల్లించాల్సి వస్తుంది. 30 కిలోల బ్యాగును రెండున్నర ఎకరాల్లో చల్లుకోవచ్చు.

\- వెంకటేశ్వర్లు, ఏఓ

అంబరాన్నంటిన హనుమాన్ శోభాయాత్ర



బచ్చన్నపేట: శోభాయాత్రలో మాలధారులు



భజన చేస్తున్న మాలధారులు

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ మాలధారులు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు, యజ్ఞం నిర్వహించారు. దాతలు స్వాములకు అన్నదానం చేశారు. మండల కేంద్రంలో రాత్రి హనుమాన్ శోభా యాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, ఉత్సవ మూర్తి ఆంజనేయస్వామి విగ్రహంతో ఊరేగింపుగా బయలు దేరారు. ఆలేరు రోడ్డు మీదుగా చౌరస్తా నుంచి దుర్గామాత ఆలయం వరకు హనుమాన్ నామస్మరణలతో మాలధారులు ముందుకు కదిలారు. కాషాయజెండాలతో స్వాములు నాట్యం చేస్తూ జై హనుమాన్, జై జై హనుమాన్ మేమంతా హిందూ బంధువులమంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఆలయాల్లో యజ్ఞం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ శివాలయంలో హనుమాన్ మాలధారులు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహాయజ్ఞం, హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనంలో ఆంజనేయస్వామి విగ్రహంతో స్వాములు శివాలయం నుంచి గ్రామ పుర వీధుల్లో భక్తిశ్రద్ధలతో జై హనుమాన్ అంటూ స్మరిస్తూ శోభాయాత్ర చేశారు.మాలధారులు పోకల వెంకన్న, పులి కార్తిక్, నూనె మల్లేష్, బాషుపెల్లి హేమేందర్, శివార్ల కుమార్, శ్రీశైలం, గిరబోయిన సతీష్, కొండ ఉదయ్, పండుగ అంజనేయులు, శేఖర్, గన్నోజు బుచ్చయ్య, నిమ్మల సారయ్య, అంజనేయులు, సదానందం పాల్గొన్నారు.



రఘునాథపల్లి: యజ్ఞం నిర్వహిస్తున్న మాలధారులు

సీతారాంపురంలో నగర సంకీర్తన

దేవరుప్పుల: సీతారాంపురంలోని ఉమాచంద్రమౌళీశ్వరి ఆలయ పూజారి పానుగంటి రామలింగేశ్వర్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్షాపరులకు పురవీధుల్లో ఇంటింటా జలాభిషేకం చేసి హారతులతో స్వాగతం పలికారు.

‘స్థానికం’లో గెలుపునకు సమష్టిగా పనిచేయాలి

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సమష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే మామిడాలయశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి సంస్థాగత సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ, మండల స్థాయిలో కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజుల, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, గద్దం యాకసోమయ్య, చిలువేరు కృష్ణమూర్తి, బైరు బార్గవ్, మహేందర్, ఐలేష్, నాగన్న, ఎండీ సలీం పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: కార్మికులను బానిసలుగా చేసే కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక కొత్త గాంధీ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నీల శ్రీనివాస్, పూర్ణచందర్, చిరంజీవి, రాజేంద్రప్రసాద్, అమరాజు బాబు, ఎడ్ల రాజు, అనిల్, చంద్రమౌళి, వినయ్, స్వామి, శ్రీను, ప్రమోద్, మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

పాలకుర్తి: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. నాయకులు అంబటి సోమయ్య, ఏనుగుతల వెంకన్న, షేర్ సమ్మయ్య, గాదెపాక కుమార్, తోట రాజు. దండు కృష్ణ, మైబు, నాగన్న, అబ్బాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పూర్వవైభవానికి కృషి



దేవరుప్పుల: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ కళావతి



జఫర్‌గఢ్: శిక్షణలో ఎంఈఓకు మొక్కను అందజేస్తున్న ఉపాధ్యాయులు



కొడకండ్ల: మాట్లాడుతున్న ఎంఈఓ గ్రేస్‌కేజీయారాణి

● ఎంఈఓలు

దేవరుప్పుల/బచ్చన్నపేట/కొడకండ్ల/జఫర్‌గఢ్/రఘునాథపల్లి: ప్రభుత్వ పాఠశాలల పూర్వవైభవం కోసం ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని దేవరుప్పుల, బచ్చన్నపేట, కొడకండ్ల, రఘునాథపల్లి, జఫర్‌గఢ్‌మండలాల విద్యాధికారులు జి కళావతి, ఇర్రి వెంకట్‌రెడ్డి, గ్రేస్‌కేజీయారాణి, రఘునందన్‌రెడ్డిలు సూచించారు. మంగళవారం ఆయా మండలాల్లోని చిన్నమడూరు హైస్కూల్, వెల్దిమోడల్‌స్కూల్, దేవరుప్పులలోని ఉన్నత పాఠశాల, బచ్చన్నపేట, జఫర్‌గఢ్‌లోని ఆదర్శపాఠశాలల్లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ కోసం తలపెట్టిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమ్మాని వారు ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించే దిశలో విద్యాబోధనలో నూతన మెళకువలు పాటిస్తూ విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు దోహదపడాలన్నారు. శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, రీసోర్స్‌పర్సన్లు జి. తిరుపతి రెడ్డి, జి. శంకరయ్య, ఎన్. మాలతీ లత, జి. సుహాసిని, ఎస్. కిరణ్ కుమార్, టి. జ్యోతి, విహెచ్. నర్సయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ జి. రవీందర్ రెడ్డి, యాకస్వామి, మంజుల, రాంచందర్, రామానుజ, సోమయ్య, వెంకటేశ్వర్లు, మహేందర్, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, నాగరాజు, మ్మయ్య, మల్లిఖార్జున్, రమేష్, కనకయ్య, జ్యోతి, శ్రీనివాస్, బాలాజీ, జ్ఞానానందం, అనిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు నివాళి



వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రవీణ్‌కుమార్

బచ్చన్నపేట: ఏపీలోని ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సమాధి వద్ద వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రవీణ్‌కుమార్ మంగళవారం 101 కొబ్బరి కాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకులు అనేక కుట్రలు పన్నుతున్నారని, ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనను అధిక మెజార్టీ సీట్లతో గెలిపించి సీఎంను చేయడం ఖాయమన్నారు. పలువురు నాయకులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే పూర్తి చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పశువుల కొట్టం, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఓ వసంత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఎండీపీఓ రాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు పాలకుర్తి మండలం నారబోయిన గూడెంలో జరిగే నర్సరీ, కంపోస్టు షెడ్, శ్మశనవాటిక పనులను పరిశీలించారు.

‘ఉపాధి’లో అవకతవకలకు పాల్పడితే చర్యలు



మాట్లాడుతున్న చంద్రశేఖర్

చిల్పూరు: ఉపాధిహామీలో సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్డీఓ, ప్రెసిడింగ్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయ ఆవరణలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 4వ విడత సామాజిక తనిఖీ ఎంపీడీఓ బర్మావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో గ్రామానికి సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులతో కలిసి రికార్డులను పరిశీలించారు. అవకతవకలకు పాల్పడిన వారికి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మధుసూదన్, ఏపీఓ సంధ్యారాణి, జేక్యూసీఓ రాజవర్ధన్‌రెడ్డి, ఏపీఓ మోహన్‌రావు, ఈసీ సింగపురం కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి యువతికి పుస్తె, మెట్టెల అందజేత

దేవరుప్పుల: ధర్మాపురం గ్రామానికి చెందిన శ్రీజ కుటుంబ స్థితిగతుల పట్ల స్పందించిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో మంగళవారం పుస్తె, మెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మాజీ గ్రంథాలయాల డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, ధర్మపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన దేవరాజు, తాళ్లపల్లి రామకృష్ణ, దొపాటి అనిల్, దొపాటి మల్లయ్య తదితరులు ఉన్నారు.

‘పార్టీని భ్రష్టు పట్టించొద్దు’

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీని కొందరు నాయకులు భ్రష్టుపట్టించేలా చూస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెబుతామని మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో డబ్బులు అడుగుతున్నానని కొందరు నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ కొన్ని సంవత్సరాలుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందిస్తున్నారని, అలాంటి నాయకుడిపై విమర్శలు తగవన్నారు. చెక్కుల కోసం డబ్బులు తీసుకున్న విషయంలో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

పిడుగుపాటుకు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

బచ్చన్నపేట: పిడుగు పాటుకు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయిన సంఘటన పడమటికేశ్వాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామంలో ఉరుములు, మెరుపులు, గాలులతో వర్షం కురిసింది. గ్రామంలోని చల్ల ఏజెన్సీ రైస్ మిల్లు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై భారీ శబ్దంతో

సంక్షిప్త సమాచారం

పిడుగు పడటంతో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయినది.

కొనుగోలు కేంద్రంలో కూలీలకు గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని పటేల్‌గూడెం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం ప్రమాదవశాత్తు ధాన్యం బస్తాలు హమాలీ కూలీలపై పడి ఇద్దరికి గాయాలయ్యాయి. ధాన్యం బస్తాలను లారీపై లోడ్ చేస్తుండగా పైవరుస ఉన్న బస్తాలు డోరు వద్ద ఉన్న కూలీలపై జారి పడడంతో ప్రమాదం జరిగింది. దీంతో గ్రామానికి చెందిన నాగిరెడ్డి కుమారస్వామి కాలు విరుగగా వట్టెం అనిల్‌కుమార్‌కు గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 సిబ్బంది పైలెట్ నరేశ్‌కుమార్, ఈఎంటీ శ్రవన్ కుమార్ జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అన్నదానం

జనగామ రూరల్: పట్టణానికి చెందిన డాక్టర్ అలిసేరి శృతి 31వ జయంతి సందర్భంగా తల్లిదండ్రులు శ్రీనివాస్ భాగ్యలక్ష్మి, చెల్లె శ్రావ్య, తమ్ముడు ఉదయ్, విజయ.. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్, మద్దెల కార్తీక్, మహమ్మద్ అఫ్రోజ్, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

లింగాలఘణపురం: మండలంలోని చీటూరులో మంగళవారం చెరుకు భిక్షపతికి చెందిన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రోజువారిగా పొలంలో మేత మేస్తుండగా సర్వీసు వైరు కొమ్ములకు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. సుమారు రూ.1.50 లక్షల విలువైన జెర్సీ ఆవు మృతితో బాధితుడు లబోదిబోమంటూ బోరున విలపించాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

వ్యక్తి అరెస్ట్

పాలకుర్తి టౌన్: మద్యం మత్తులో ఎస్సైపై బీరు బాటిల్‌తో దాడి చేసిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో వద్ద మద్యం మత్తులో రోడ్డుపై స్టాపర్లు, రాళ్లు పెట్టి, ప్రజలను వాహనాదారులను అడ్డుకున్నారు. నైట్ పెట్రోలింగ్ కోసం పోలీసు సిబ్బదితో వెళ్లిన ఎస్సై లింగారెడ్డి పై మద్యం మత్తులో బీరు బాటిల్‌తో దాడి చేసిన లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన ప్యారపు సోమశేఖర్‌ను అరెస్టు చేసి జిల్లా కోర్టులో జడ్జి ఎదుట హాజరుపర్చగా 14 రోజల రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

కౌలు రైతులకు ‘రైతు భరోసా’ కల్పించాలి

చిల్పూరు: కౌలు రైతులకు రైతు భరోసా కల్పించాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు జనగాం యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నపెండ్యాల గ్రామంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన 206 ఎకరాల భూమిలో 119 మంది రైతులు ఒక్కొక్కరు ఎకరం చొప్పున ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఎకరాకు రూ.వెయ్యి చొప్పున కౌలును ఎండోమెంట్ వారికి చెల్లించే వారని, ఈ సంవత్సరం రూ.1,500 చేయడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుతం కౌలు తీసుకున్న భూమిలో విద్యుత్, నీటి సౌకర్యం లేనందున మల్లంకుంట్ల నీటిని వాడుకునే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.


క్రీడలతో మానసికోల్లాసం



టాస్ వేసి పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

నర్మెట: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎస్సై నగేష్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగారావు అన్నారు. మంగళవారం మరియాపురం గ్రామంలో క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. నాయకులు పెద్ది రాజిరెడ్డి, చింతకింది సురేష్, గద్దల కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, చెవుల పర్శరాములు యాదవ్, శ్రీధర్, యూత్ సభ్యులు వినోద్‌కుమార్, కుమార్, నరేష్, భాస్కర్, రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

‘దయాకర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు తగవు’



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: ప్రజాక్షేత్రంలో సుదీర్ఘకాలంగా ప్రజాప్రతినిధిగా రాణించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగవని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి విమర్శించారు. తొర్రూరు కాంగ్రెస్ సమావేశంలో దయాకర్‌రావుపై ఝాన్సీరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరంగా చర్య తీసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో ఎస్సై ఊర సృజన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, బస్వ మల్లేషం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, యూత్ నియోజకవర్గ, మండల అధ్యక్షుడు గద్దం రాజు, నవీన్, మండల నాయకులు అర్జున్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.